





# మనం

## నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం | 4 | జూన్ | 2026 | పేజీలు 5 | www.manamepaper.com




# ధాన్యం త్వరగా అన్‌లోడ్ చేయాలి

### కలెక్టర్ అనురాగ్ జయంతి

**ధాన్యం కొనుగోలు, ధాన్యం అన్ లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. బుధవారం వలిగొండ మండలం నాగారంలోని వాసవి రైస్ మిల్లును జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంక రెడ్డి తో కలిసి తనిఖీ చేశారు.**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 3 (మనం న్యూస్) : ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం రైస్ మిల్లులో దాన్యం లోడు లారీలు ఎన్ని ఉన్నాయని ఆరా తీశారు. లోడ్ తో వచ్చిన లారీలను ఎప్పటికపుడు అన్లోడ్ చేయాలన్నారు. ప్రతి రోజు ధాన్యం లోడుతో ఎన్ని లారీలు మిల్లుకు వస్తున్నాయి అని అడిగి తెలుసుకున్నారు. ఒక్కో లారీ అన్లోడ్ చేయడానికి ఎంత సమయం పడుతుందని అడిగి తెలుసుకొని వచ్చిన వెంటనే హమాలీలతో అన్లోడ్ చేయించాలన్నారు. ధాన్యం అన్లోడ్ చేయడం కోసం మిల్లులో హమాలీలు సరిపడా ఉన్నారా లేదా అని ఆరా తీసి సరిపడ హమాలీలు లేకపోతే ఎక్కువ మందిని పెట్టుకొని ధాన్యం దిగుమతి చేయాలన్నారు. ఎట్టి పరిస్థితి లోనూ మిల్లుల వద్ద ధాన్యం లోడ్ తో వచ్చిన వాహనాలు ఆగడానికి వీలు లేదన్నారు. ఏ రోజు వచ్చిన లారీ ఆరోజే అన్లోడ్ చేసి పంపించాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వెంట వెంటనే లారీలను తిరిగి పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై అధికారి రోజా రాణి,,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జనగణన సర్వేకు సహకరించాలి

## కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్

**జనగణన-2027 సర్వే దేశాభివృద్ధికి కీలకమైన ప్రక్రియ అని, ప్రజలందరూ ఎనిమరేటర్లకు సహకరించి తమ వివరాలను పూర్తిస్థాయిలో నమోదు చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ పిలుపునిచ్చారు.**

సూర్యాపేట జూన్ 03 (మనం ప్రతినిధి) : ఇంటింటికి వచ్చే సర్వే సిబ్బందికి సరైన సమాచారం అందించి జనగణన విజయవంతం కావడానికి తోడ్పడాలని సూచించారు.జనగణన-2027 సర్వేలో భాగంగా బుధవారం అధికారులు కలెక్టరేట్ కార్యాలయానికి వెళ్లి జిల్లా కలెక్టర్ నమోదు చేసిన వివరాలను వెరైఫికేషన్ పూర్తి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జనగణన ద్వారా సేకరించే గణాంకాలు ప్రభుత్వ విధానాలు, సంక్షేమ పథకాల రూపకల్పనకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రజలు ఎలాంటి అపోహలకు తావివ్వకుండా సర్వేలో పాల్గొని ఖచ్చితమైన వివరాలు అందించాలని కోరారు.ఈ సందర్భంగా సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.

# విధి నిర్వహణలో ప్రజల మన్ననలను పొందాలి

**వివాదాలు లేకుండా చట్ట పరిధిలో పనిచేయాలి : ఎస్పీ నరసింహ**

**పారదర్శకంగా కౌన్సిలింగ్**

**సిబ్బంది ఆరోగ్యం సేవలు పనితీరు కు ప్రాధాన్యం ఇస్తూ బదిలీ**

**వత్తిడి సమస్యలను అధిగమించి**

సూర్యాపేట

జూన్ 03 (మనం ప్రతినిధి) : జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వర్తిస్తున్న 77 మంది హెడ్ కానిస్టేబుల్స్ 25 మంది కానిస్టేబుల్స్ పారదర్శకంగా కౌన్సిలింగ్ నిర్వహించి బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో బదిలీ ఉత్తర్వులు జారీచేసిన జిల్లా ఎస్పి నరసింహ ఈ సందర్భంగా మాట్లాడుతూ వివాదాలకు తావులేకుండా ఒత్తిడిని సమస్యలను అధిగమిస్తూ ప్రజలకు

- మిగతా 2లో..



# పాఠశాలలో 10 శాతం విద్యార్థుల నమోదు పెంచాలి

## ఇంటర్మీడియట్, డిగ్రీ స్థాయిల్లోనూ ప్రవేశాల పెంపుపై ప్రత్యేక దృష్టి

**విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి యోగిత రాణ**



నల్గొండ – జూన్ 3 ( మనం ప్రతి నిధి) : బడిబాట కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించి ప్రతి పాఠశాలలో కనీసం 10 శాతం మేర విద్యార్థుల నమోదును పెంచాలని విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి యోగితా రాణి సూచించారు. బుధవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లాల కలెక్టర్లతో జిల్లాల విద్యాశాఖ పనితీరును సమీక్షించారు. బడిబాట కార్యక్రమాన్ని గ్రామాలు, వార్డుల స్థాయిలో విస్తృతంగా నిర్వహించి ప్రభుత్వ విద్యాసంస్థలలో విద్యార్థుల నమోదును పెంచాలని యోగితా రాణి సూచించారు. పాఠశాల విద్యతో పాటు ,ఇంటర్మీడియట్, డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాల పెంపుపై ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పలు కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు అల్పాహార పథకం, ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ, మధ్యాహ్న భోజన పథకం వంటి కార్యక్రమాలు ఈ విద్యా సంవత్సరంలో అమలులో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ సదుపాయాలపై తల్లిదండ్రులు, విద్యార్థుల కు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.డిగ్రీ కళాశాలల్లో నైపుణ్యాధా రిత విద్యకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, విద్యార్థుల్లో ఉద్యోగ అవకాశా లను పెంపొందించే విధంగా కోర్సులు అందుబాటులోకి తీసుకువస్తున్నామని తెలిపారు. నైపుణ్యాభివృద్ధి ద్వారా యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, జిల్లా రెవిన్యూ అధికారి దశరథ్ నాయక్, జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్ రావు, ఇంటర్మీడియట్ వైద్యాధికారి అధికారి దస్రునాయక్, మహాత్మా గాంధీ యూనివర్సిటీ అడ్మిన్ డైరెక్టర్ రేఖ పాల్గొన్నారు.





# నర్సింగ్ భట్ల లో మరో ఆణిముత్యానికి అండగా హెల్పింగ్ హాండ్స్

నలగొండ-- జూన్ 3( మనం న్యూస్) : జడ్పిహెచ్ఎస్ నర్సింగ్ భట్ల పాఠశాల లో చదివిన మన గ్రామం విద్యార్థిని పెటిక శ్రావణి ఐఐఐటి బాసర లో సీట్ సాధించిన సందర్భంగా నర్సింగ్ భట్ల గ్రామ సర్పంచ్ జకీరా తాజోద్దీన్ సన్మానం చేసి,5000 రూపాయల ఆర్థికసహకారం అందించారు. భవిష్యత్తులో శ్రావణి ఉన్నతమైన స్థానంలో ఉండాలని గ్రామానికి వారి కుటుంబానికి మంచి గుర్తింపు తేవాలని గ్రామ సర్పంచ్ అన్నారు. విద్య చెప్పిన గురువులు శ్రీ గోపాలరెడ్డి సార్ గారు సన్మానం చేసి 5000/- నగదు,రవీంద్రచారి సార్ 2500/- మరియు సైదుల్ రావు సార్ 2500/- నగదు పి ఎస్ హెచ్ ఎం కృష్ణవేణి మేడం గారు సన్మానం చేసి 1000 నగదుఅంద జేసినారు.హెల్పింగ్ హాండ్స్ అందరికీ ధన్యవాదాలు ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ మారయ్య గారు,గ్రామ ఉపసర్పంచ్ అనసూయ వార్డు సభ్యులు బడుపుల లింగయ్య,సంతోష తదితరులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో ప్రజల మన్నలను పొందాలి

మొదటి పేజీ తరువాయి



పోలీసు సేవలు అందించడంలో చట్ట పరిధిలో సమర్థవంతంగా పనిచేయాలని ఆదేశించారు. పారదర్శకంగా కౌన్సిలింగ్ నిర్వహించి సిబ్బంది కోరుకున్న పోలీస్ స్టేషన్ కు బదిలీ చేశారు. కోరుకున్న చోటుకు పోస్టింగ్ ఇచ్చాం, అనుభవాన్ని ఉపయోగించి పోలీసు సేవలు అందించాలని సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ల నందు పని చేస్తూ సుదీర్ఘకాలం ప్రజలకు సేవలు అందించిన అనుభవం ఉన్నదని, కష్టమైన పరిస్థితుల్లో కూడా ఉద్యోగం నిర్వహించి ఈ స్థాయికి వచ్చారు అన్నారు, మీ పూర్తిస్థాయి అనుభవాన్ని ఉపయోగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, పోలీస్ స్టేషన్లో స్టేషన్ హౌజ్ అధికారికి, జూనియర్స్ కు, తోటి సిబ్బందికి పనిలో కలుపుకుని కష్ట పడి పని చేస్తూ ఆదర్శంగా ఉండాలని పేర్కొన్నారు .కేసుల దర్యాప్తులో నైపుణ్యం, మెళకువలు చూపాలి, కొత్త చట్టాల ప్రకారం హెడ్ కానిస్టేబుల్ స్టేషన్ ఇంఛార్జి అధికారిగా పోలీస్ స్టేషన్ లో అన్ని విధులను, పనులను పర్యవేక్షణ చేయాలి. సమస్యలు, ఫిర్యాదులను పై అధికారుల దృష్టిలో పెట్టాలి. అధికారులతో మంచి సమన్వయం కలిగి ఉండాలి వెల్లడించారు. హెడ్ కానిస్టేబుల్ బాధ్యతగా ఉండకపోతే స్టేషన్ లో ఉన్న క్రింది స్థాయి సిబ్బంది పనిలో నైపుణ్యం సాధించలేరు అని స్పష్టం చేశారు. స్టేషన్ పరిధిలో జరిగే సాంఘిక కార్యకలాపాలు గుర్తించి నిరోధించడంలో కృషి చేయాలని సూచించారు. మంచి ఆహార అలవాట్లు కలిగి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి, సమయం దొరికినప్పుడు వ్యాయామం చేయడం, యోగ చేయడం లాంటి చేయాలి అన్నారు. రోడ్డు ప్రయాణ సమయంలో జాగ్రత్తగా ఉండాలని విధులు నిర్వర్తించే చోటే నివాసం ఉండాలని పేర్కొన్నారు. అంచనాలకు మించి పని చేయాలని పిర్యాదుదారుల పట్ల మర్యాద ప్రవర్తించాలి, బరోసా కల్పిస్తూ వేగంగా స్పందించాలని సూచించారు. సామాజిక అంశాలు రోడ్డు భద్రత, రోడ్డు ప్రమాదాల నిర్మూలన, సైబర్ మోసాలు, డ్రగ్స్ గంజాయి నిర్మూలన, అసాంఘిక చర్యల నిర్మూలన పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి చెప్పుకొచ్చారు. చట్టప్రకారం పని చేయండి. నేరాలు, తప్పులు చేసేవారి పట్ల, ప్రజలను ఇబ్బంది పెట్టే వారి పట్ల. ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించవద్దు అన్నారు.ఈ కార్యక్రమం లో అడ్మినిస్ట్రేషన్ అధికారి మంజు భార్గవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, పోలీస్ సంఘం అధ్యక్షులు ఎస్ఐ రామచందర్ గౌడ్, సెక్షన్ సూపరింటెండెంట్ సబితా రాణీ, సీసీ సందీప్, సిబ్బంది ఉన్నారు.



# ప్రభుత్వ భూముల కబ్జాలపై కఠిన చర్యలు

## జిల్లా కలెక్టర్. బి చంద్రశేఖర్

నల్గొండ – జూన్ 3 ( మనం ప్రతినిధి) : ప్రభుత్వ భూములు, చెరువుల శిఖం భూములను ఎవరైనా అక్రమంగా కబ్జా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్. బి చంద్రశేఖర్ హెచ్చరించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆర్డీఓలు, తహసీల్దారులతో సాదా బైనామా, భూభారతి, ల్యాండ్ సర్వే అంశాలపై సమీక్ష నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న సాదా బైనామా దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రైతులకు త్వరగా న్యాయం చేయాలని అన్నారు. సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారంలో ఎవరైనా డబ్బులు తీసుకుని పనులు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. జిల్లాలో ప్రభుత్వ భూములు, చెరువుల శిఖం భూములు, ఇతర ప్రజా ప్రయోజన భూములను ఆక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. అలాగే భూభారతి సంబంధిత కేసులను త్వరగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. డివిజన్ స్థాయిలో నిర్వహిస్తున్న ప్రజావాణిలో వచ్చిన సమస్యలు జిల్లా స్థాయికి రావడం సరికాదని, ప్రజల సమస్యలను స్థానికంగానే పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇకపై తాను డివిజన్ స్థాయి ప్రజావాణి కార్యక్రమాల్లో పాల్గొంటానని చెప్పారు. అదేవిధంగా అటవీ, రెవెన్యూ, దేవాదాయ శాఖలకు చెందిన భూముల సర్వేను వేగవంతం చేసి, భూ రికార్డులను సమగ్రంగా రూపొందించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఎస్ ఐ ఆర్ లో భాగంగా డోర్ టు డోర్ బిఎల్ఓ లతో పని చేయించుకోవాలని,గురువారం జరగబోయే గ్రామ సభలో అందరు పాల్గొని ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాలన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ అధికారి దశరథ్ నాయక్ ,ల్యాండ్ సర్వే ఏడి ధీరజ్, ఆర్డీఓలు, తహసీల్దారులు మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# చిన్న పత్రికల సంఘం జిల్లా కమిటీ ఎన్నిక

## అధ్యక్షులుగా ఆబోజు మదనాచారి

నల్లగొండ- జూన్ 3 (మనం న్యూస్) : టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా మహాసభ నకిరేకల్ లో బుధవారం నిర్వహించడం జరిగింది. ఇట్టి మహాసభలో జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి నల్లగొండ జిల్లా చిన్న పత్రికల సంఘం జిల్లా కమిటీని ప్రకటించడం జరిగింది. జిల్లా గౌరవ అధ్యక్షులుగా గంగాధర వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులుగా అబ్బోజు మదనాచారి, జిల్లా ఉపాధ్యక్షులుగా ఇమ్మడి పాక వెంకన్న, గుడిపాటి శ్రీనివాసులు ,ఎండి షరీఫ్ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శిగా పిట్టల రామకృష్ణ, సహాయ కార్యదర్శులు గా జగదీశ్వర చారి, ఎన్ కృష్ణారావు, మహమ్మద్ యజాసోద్దీన్, జిల్లా కోశాధికారి గా పొట్టుముత్తు అశోక్, కార్యవర్గ సభ్యులుగా శంకర్ రెడ్డి, ఖుద్దుస్ ,గౌరవ సలహాదారులు కంది సూర్యనారాయణ ఎన్నికైనట్టు మహాసభలో ప్రకటించారు.





## నాణ్యత విషయంలో రాజీ పడొద్దు

సూర్యాపేట టౌన్, జూన్ 03, మనం న్యూస్: వినియోగదారుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, నాణ్యత విషయంలో ఏమాత్రం రాజీపడకుండా రుచికరమైన పిండి వంటలను అందించాలని మున్సిపల్ చైర్ పర్సన్ మోరిశెట్టి నివేదిత అన్నారు. బుధవారం పట్టణంలోని విద్యానగర్ శివాలయం సమీపంలోని తిరుమల స్వగృహ ఫుడ్స్ ను కౌన్సిలర్లు గండూరి పావని, గుణగంటి హేమలతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... ఉపాధి అవకాశాలను పెంపొందించుకునేందుకు ఇలాంటి వ్యాపారాలు కుటుంబ పోషణకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఎల్లప్పుడూ నాణ్యత కలిగిన ఆహార పదార్థాలు విక్రయించి ప్రజల మన్ననలు పొందాలన్నారు. నిర్వాహకులు కందిబండ నాగరాజు, మామిడాల కళాధర్ లు మాట్లాడుతూ.... అన్ని రకాల పిండి వంటలు, పచ్చళ్ళు, స్వీట్లు వంటి ఆర్డర్ లో ద్వారా ఇతర ప్రాంతాలకు కొరియర్ ద్వారా పంపడం జరుగుతుందని పేర్కొన్నారు.



## మూడేండ్ల లోపు చిన్నారులను అంగన్వాడీలకు పంపండి

### సర్పంచ్ సురేష్

కోదాడ, జూన్ 03(మనం న్యూస్):మూడు సంవత్సరాల లోపు పిల్లలను అంగన్వాడీ సెంటర్లకు పంపించండి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచి పాలకి సురేష్ అన్నారు. మండల పరిధిలోని దోరకుంట గ్రామం లో గల ఆర్అండ్ఆర్ సెంటర్ నెమలిపురి కాలనీలో అంగన్వాడి సెంటర్ నందు పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచి పాలకి సురేష్ పాల్గొని పిల్లలతో అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగనవాడి కేంద్రాల ద్వారా చిన్న పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో సర్పంచి పాలకి సురేష్ ,వార్డ్ మెంబర్ కోనపర్తి తిరుమల చారి, అంగన్వాడి టీచర్ నాగమణి పిచ్చిరెడ్డి, కస్పరాజు సురేష్, మధు పిల్లల యొక్క తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## స్వేరో ఐడియాలజీ తోనే అణగారిన వర్గాల అభివృద్ధి: కిరణ్

కోదాడ, జూన్ 03(మనం న్యూస్):స్వేరోస్ నెట్వర్క్ ను కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా విస్తరించాలనే స్వేరోస్ కేంద్ర నాయకులు బల్గూరి దుర్గయ్య ఆదేశానుసారం బుధవారం కోదాడ మండల పరిధిలోని రామలక్ష్మి పురం గ్రామంలో పాముల రాకేష్ ఆధ్వర్యంలో లో స్వేరోస్ గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర నాయకులు చెరుకుపల్లి కిరణ్ పాల్గొని మాట్లాడుతూ పేద వర్గాలు వెనుకబాటుకు గురవడానికి కారణం విద్య లేకపోవడమేనని విద్య ద్వారానే ఆర్థిక సామాజిక ఎదుగుదల సాధ్యమవుతుందని అందుకే ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆలోచన లో నుండి వచ్చిన అక్షరం ఆర్థికం ఆరోగ్యం అనే నినాదంతో స్వేరోస్ నెట్వర్క్ పనిచేస్తుందని, అదే స్వేరో ఐడియాలజీ అని ఆ ఐడియాలజీతో అణగారిన వర్గాలు అభివృద్ధి సాధించవచ్చు అని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చెడపంగు నాగార్జున, నూతన కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# ప్రభుత్వమే ఓటర్లను ఎంపిక చేసే పరిస్థితి



సూర్యాపేట టౌన్, జూన్ 03, మనం న్యూస్: ప్రజలు ప్రభుత్వాలను ఎన్నుకునే ప్రజాస్వామ్య విధానానికి బదులుగా ప్రభుత్వమే ఓటర్లను ఎంపిక చేసే పరిస్థితికి దేశాన్ని నెట్టివేస్తోందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి విమర్శించారు. బుధవారం పట్టణంలోని స్టార్ బ్యాంక్ ఎట్ హాల్ రెండు రోజులపాటు జరిగే ఆ పార్టీ సూర్యాపేట జిల్లాస్థాయి రాజకీయ శిక్షణ తరగతులను రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి సాగర్, ఆమె ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియను రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకోవాలని కేంద్రంలో బీజేపీ చూస్తోందన్నారు. ఆ పార్టీ విధానాలకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య శక్తులన్నీ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం తమ ఇష్టానుసారం పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలను పెంచుతుందని ఆరోపించారు. ఇప్పటికే యుద్ధాల మూలంగా ప్రజలపై బారాలు పడి ఇబ్బంది పడుతున్న ప్రజలపై మునిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా ఇంధన ఆయిల్ ధరలు పెంచడం సమంజసం కాదన్నారు. ధరల నియంత్రణకు చర్యలు చేపట్టాలన్నారు. ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల ముందు ఎలాంటి గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచమని చెప్పి రోజు విడిచి రోజు పెంచడంలో అర్థం లేదన్నారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులను ముందుగానే అందుబాటులో ఉంచాలని, నాణ్యమైన వ్యవసాయ ఇన్పుట్ల సరఫరాకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు జారీ చేసి బ్యాంకు రుణాలు అందేలా చూడాలని డిమాండ్ చేశారు. కార్మికులు అనేక పోరాటాలు చేసి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడు లుగా విభజించి కార్మికులకు నష్టం కలిగించే చర్యలకు బిజెపి ప్రభుత్వం పూనుకుంటుందని విమర్శించారు. దీని మూలంగా దేశంలోని కోట్లాదిమంది కార్మికులు తమ హక్కులను కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పేరు మార్చి వీబిజీరాంజి పేరుతో నూతన బిల్లును తీసుకువచ్చారని, ఆ బిల్లు అమలు అయితే కోట్లాదిమంది ఉపాధి కూలీలు ఉపాధి హామీ పనులకు దూరం అయ్యే పరిస్థితి నెలకొంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ చట్టం వల్ల అనేక కుటుంబాలలో వెలుగులు నింపిందన్నారు. రెండు పూటలా ఫోటో విధానాన్ని వెంటనే రద్దు చేయాలని, ఆ విధానం వలన వడదెబ్బ తగులుతుందనన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రేవంత్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు అవుతున్న నేటికీ ఇచ్చిన హామీని అమలు చేయలేదని ఆరోపించారు. మహిళలకు 2500, వ్యవసాయ కార్మికులకు ఏడాదికి 12,000, గ్యాస్ సబ్సిడీ, నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు వంటి హామీలు అటకెక్కించారని విమర్శించారు. జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి ప్రిన్సిపాల్ గా వ్యవహరించిన ఈ శిక్షణ తరగతులలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు, మట్టి పెల్లి సైదులు, కోట గోపి, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, మండల, పట్టణ శాఖ కార్యదర్శిలు, సిపిఎం మండల, పట్టణ కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శులు పాల్గొన్నారు.

# రైతుల చేత పౌర సన్మానం పొందిన విద్యుత్ కార్మికుడు

**రైతుల మన్ననలు పొందిన ఏకైక విద్యుత్ కార్మికుడు నాదెళ్ల బాలకృష్ణ**

**శ్రమశక్తి అవార్డుకు అర్హులు నాదెళ్ల బాలకృష్ణ**

**సర్పంచ్ బల్గూరి స్నేహ దుర్గయ్య**



కోదాడ, జూన్ 03(మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రములో రైతుల చేత పౌర సన్మానం పొందిన విద్యుత్ కార్మికుడు నాదెళ్ల బాలకృష్ణ అని సర్పంచి బల్గూరి స్నేహ దుర్గయ్య అన్నారు. మండల పరిధిలోని గణపవరం గ్రామంలో మే 1 ప్రపంచ కార్మిక దినోత్సవం పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కోదాడ మండల సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ నాదెళ్ల బాలకృష్ణ కు శ్రమశక్తి అవార్డును ప్రధానం చేసిన సందర్భంగా గ్రామంలోని రైతులు, ప్రజలు, నాయకుల ఆధ్వర్యంలో స్థానిక గ్రంథాలయంలో పౌర సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచి బల్గూరి స్నేహ దుర్గయ్య పాల్గొని సన్మాన గ్రహీతను శాలువా బొకేతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2024 లో తెలంగాణ రాష్ట్రంలో వచ్చిన వరదల విపత్తుకు గణపవరం గ్రామంలో విద్యుత్ స్తంభాలు పడిపోయి విద్యుత్ సమస్య ఏర్పడినప్పుడు బాలకృష్ణ తక్కువ రోజులలో సమస్యను అధిగమించాడని అన్నారు. గ్రామంలో కరెంటు సమస్య వచ్చిందంటే అది చిన్న పెద్ద అనే తేడా లేకుండా సమస్యను తక్షణమే పరిష్కరిస్తాడని అన్నారు. రైతులు మాట్లాడుతూ కరెంటు సమస్య వచ్చినప్పుడు కన్స్యూమర్ ఇబ్బంది పడకుండా ఆ సమస్యను పరిష్కరిస్తాడని అన్నారు. విద్యుత్ వినియోగంపై రైతులకు అవగాహన కల్పిస్తూ అదే విధంగా రైతులు ప్రభుత్వానికి చెల్లించాల్సిన కరెంటు బకాయిలను రైతులతో చెల్లించేవారని అన్నారు. అనంతరం సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ నాదెళ్ల బాలకృష్ణ మాట్లాడుతూ వినియోగదారులకు ఎప్పుడు విద్యుత్ సమస్య వచ్చిన నేను ముందుండి పరిష్కరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి శంకరశెట్టి కోటేశ్వరరావు, మాజీ సర్పంచి కామిశెట్టి కృష్ణవేణి నరసింహారావు, కాంగ్రెస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు ఇర్ల సీతారామరెడ్డి, దేవాలయ చైర్మన్ ఇర్ల వరాల్ రెడ్డి, మాజీ చైర్మన్ ఇర్ల నారపరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు జాబిశెట్టి నాగప్రసాద్, మాజీ ఉపసర్పంచి పోశం కృష్ణయ్య, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ పోశం ఎర్రకొండలు, సంపేట శ్రీనివాసరావు, పోటు ప్రసాద్, ఇర్ల శ్రీనివాసరెడ్డి, కాసాని శ్రీను, గునుకుల కోటిరెడ్డి, ముడియాల బ్రహ్మారెడ్డి, రంజిత్, వెంకన్న, విద్యుత్ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# టీయూడబ్ల్యూజె (ఐజెయూ) అభివృద్ధికి అన్ని రకాలుగా కృషి

**సంఘం నియోజకవర్గ సహాయ కార్యదర్శి సయ్యద్**

నల్లగొండ- జూన్ 3 (మనం న్యూస్) : జె ఐ జెయు అభివృద్ధికి అన్ని రకాలుగా కృషి చేస్తానని ఆ సంఘం నియోజకవర్గ సహాయ కార్యదర్శి ఎండి సయ్యద్( మనం పేపర్ నల్గొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్) అన్నారు. బుధవారం నకరేకల్ పట్టణంలో సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయనను నియోజకవర్గ సహాయ కార్యదర్శిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన సహకరించిన సంఘం రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ, ప్రధాన కార్యదర్శి నారాయణ , జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి, ప్రభాకర్ రెడ్డి ,చంద్రశేఖర్ రెడ్డి, పులిమామిడి మహేందర్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు.



## జేఈఈ అడ్వాన్స్‌లో 399 ర్యాంకర్ సాధించిన ఆర్.చంటి

**డిఎస్ఆర్ సత్యం ఫౌండేషన్ ఆర్థిక సాయం**

నల్గొండ- జూన్ 3 (మనం న్యూస్) : ఆల్ ఇండియా అడ్వాన్స్ జాయింట్ ఎంట్రెన్స్ ఎగ్జామ్ పరీక్ష ఫలితాలలో ఆల్ ఇండియా 399 ర్యాంకు సాధించిన నల్గొండ రామగిరి ఎస్ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థి రామావత్ చంటి కి కౌన్సిలింగ్ ఖర్చుల నిమిత్తం డి ఎస్ ఆర్ సత్యం ఫౌండేషన్ తరపున ఫౌండేషన్ చైర్మన్ దోనాల శ్రీనివాస్ రెడ్డి బుధవారం రామావత్ చంటి తండ్రి రమావత్ భీమా కి 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మధు ,రమణారెడ్డి తదితరులు లు పాల్గొన్నారు.



# రామునిగుండ్ల తండాలో ఉచిత కంటి వైద్య శిబిరం

**ప్రారంభించిన సర్పంచ్ గోపీ నాయక్**

బీబీనగర్: జూన్3, (మనం న్యూస్) : మండలంలోని రామునిగుండ్ల తండ గ్రామపంచాయతీ పరిధిలో సర్పంచ్ బానోతు గోపీ నాయక్ ఆధ్వర్యంలో ఆనంద్ ఐ ఇన్స్టిట్యూట్, హబ్సిగూడ వైద్య బృందం పర్యవేక్షణలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామ ప్రజలకు మెరుగైన కంటి ఆరోగ్య సేవలు అందించాలనే ఉద్దేశంతో నిర్వహించిన శిబిరానికి విశేష స్పందన లభించింద న్నారు. అడిగిన వెంటనే తమ గ్రామంలో కంటి శిబిరాన్ని ఏర్పాటు చేసిన ఆనంద్ ఐ ఇన్స్టిట్యూట్, హబ్సిగూడ వైద్య బృందం సభ్యులు డాక్టర్ ప్రియాంక, ఆప్టోమెట్రిస్టులు శిరీష, నవ్య, ఉమ, నాగరాజు, క్యాంప్ కో-ఆర్డినేటర్ యు. పూర్ణచందర్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మొత్తం 86 మంది గ్రామస్తులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి వైద్యుల సూచనలు అందజేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆరోగ్య సేవలను చేరువ చేయడంలో ఇటువంటి శిబిరాలు ఎంతో ఉపయోగపడతాయని సర్పంచ్ గోపీ నాయక్ తెలిపారు. అలాగే గ్రామ ప్రజలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి, ఇటువంటి ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బానోతు శ్రావణి-శ్రీనివాస్, గ్రామ పంచాయతీ కార్యదర్శి టి. విద్య, వార్డు సభ్యులు బానోతు రావి, భూక్యా సుధాకర్, బానోతు పచ్య, దారావత్ రాజు, జరుపుల లింగం, బానోతు జగ్గ, బానోతు తులసిరాం తదితరులు పాల్గొన్నారు.



# ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తా



సూర్యాపేట టౌన్, జూన్ 03, మనం న్యూస్: ఎన్నిక సందర్భంగా మేనిఫెస్టోలో పేర్కొన్న హామీలన్నింటిని అమలు చేస్తానని పట్టణ ఆర్యవైశ్య అధ్యక్షులు బెలిదే శ్రీనివాస్ స్పష్టం చేశారు. బుధవారం పట్టణంలోని శ్రీ వాసవి సేవా సమితి కార్యాలయంలో ఆ సమితి ఆధ్వర్యంలో ఆయన్ని సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టణ ఆర్యవైశ్యుల అభివృద్ధికి నా సహకారాన్ని ఎల్లప్పుడూ అందిస్తానని, ప్రత్యక్షంగా, పరోక్షంగా నా విజయానికి కృషి చేసిన ప్రతిఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ వాసవి సేవా సమితి పట్టణ ఆర్యవైశ్య మహాసభ చేయు పలు సేవా కార్యక్రమాలకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని సేవా సమితి అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారులు బచ్చు పురుషోత్తం, దేవరశెట్టి నాగరాజు, సోమా ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహా దారులు గోపారపు రాజు ఉపాధ్యక్షులు కక్కిరేణి చంద్రశేఖర్, రాచకొండ శ్రీనివాస్, కుంచ పర్తి రాజశేఖర్, తోనుకునూరి కృష్ణ మూర్తి, కర్నాటి కృష్ణ, తప్పి అనిల్ కుమార్, బొల్లం సురేష్, గజ్జల రవీందర్, బచ్చు శ్రీనివాస్, శ్రీరంగం రాము, పోలా లక్ష్మీనారాయణ, సోమ ధనుంజయ్, కొండ అనిల్ కుమార్, గోరంట్ల శ్రీనివాస్, హనుమంతు, గుడిపాటి రమేష్, గుండా వెంకన్న,దేవరశెట్టి ఉమారాణి, మిట్టపల్లి రమేష్, బిక్కు మల్ల కృష్ణ, పోతుగంటి రామారావు, నాగేశ్వరరావు, ఉమామహేశ్వర్, సోమ శ్రీశైలం, మహంకాళి సోమయ్య, తోట లచ్చయ్య, శ్రీనాథ్ పాల్గొన్నారు.



## అలివేలు మరణం ఆ కుటుంబానికి తీరని లోటు

కోదాడ//నడిగూడెం, జూన్ 03(మనం న్యూస్) : మండల పరిధిలోని చెన్నకేశవపురం గ్రామంలో ఉప సర్పంచ్ కటికల పుల్లయ్య తల్లి అలివేలు వడదెబ్బతో అకాల మరణం చెందినారు. వారి మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన సర్పంచి గోసుల రాజేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బూత్కూరి వెంకటరెడ్డి. అనంతరం వారు మాట్లాడుతూ అలివేలు ఆత్మకు శాంతిచేకూరాలని ఆ భగవంతుని ప్రార్థించారు. ఆ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటదని తెలిపారు. అనంతరం ఉపసర్పంచి నీ పరామర్శించి మనోధైర్యాన్ని నింపారు. వీరి వెంట వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శీను, మాజీ ఉపసర్పంచి అనంత ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## విషాహారం తిని స్పృహ కోల్పోయిన దున్న



కోదాడ, జూన్ 03:(మనం న్యూస్) : పట్టణంలో ఒక పశువుల యజమాని ఎప్పటిలానే తన పశువులను బైటకు వదిలారు. రాత్రి పొద్దుపోయిన తరువాత ఇంటికి వచ్చిన దున్న తెల్లారేసరికి నోటి నుండి చొంగ కారుతూ స్పృహలేకుండా ఒళ్ళు బిగదీసుకొని పడిపోయింది. రైతు వైద్యం కోసం స్థానిక ప్రాంతీయ పశువైద్యశాలకు తరలించగా పరీక్షించిన అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్య రెండు రకాల గ్లూకోజ్ అందిస్తూ, విషానికి విరుగుడు ఇస్తూ ఆరుగంటల పాటు శ్రమించిన అనంతరం దున్న మెలకువ లోకి వచ్చి తల లేపి కూర్చుంది. ప్రాణం పోయింది అనుకున్న దూడ లేచి కూర్చోవడం తో యజమాని సంతోషించారు. చికిత్సా కార్యక్రమములో సిబ్బంది చంద్రకళ, సాగర్ పాల్గొన్నారు.

## ఎంపీ చామలకు టిపీసీసీ ప్రెసిడెంట్ పదవి ఇవ్వాలి

**కాంగ్రెస్ నేత సామల ప్రవీణ్ రెడ్డి**



బీబీనగర్: జూన్3, (మనం న్యూస్) : అనునిత్యం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకు వెళ్లడంతో పాటు ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న తప్పుడు ఆరోపణలను ఎప్పటికప్పుడు ఖండిస్తూ పార్టీ ఎదుగుదలలో కీలక పాత్ర పోషిస్తున్న భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డికి టిపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ నేత సామల ప్రవీణ్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంపీ దగ్గరకు వచ్చేకార్యకర్తల కష్టాలను తీరుస్తూ ముందుకు సాగుతున్న వ్యక్తి కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. అలాంటి వ్యక్తికి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇచ్చినట్లయితే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందన్నారు. అధిష్టానం ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు.

## నేటి నుండి గ్రామ సభలు : ఎంపీడీఓ



పెన్ పహాడ్ జూన్03 (మనం న్యూస్):రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెలెందుకు నేటి నుండి ఈనెల 10వ తేదీ వరకు మండలంలోని అన్ని గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఏ జానయ్య బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 4,6,8,10 తేదీలలో మండలం లోని 29 గ్రామపంచాయతీలలో మండల స్థాయి అధికారుల పర్యవేక్షణలో గ్రామపంచాయతీ కార్యదర్శుల తో గ్రామ సభలు నిర్వహించనున్నట్లు, వివిధ అంశాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు గ్రామ సభలలో ప్రజలు ప్రత్యక్షంగా పాల్గొని గ్రామాలలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించుకోవాలని అదేవిధంగా అధికారుల సూచనలు పాటించాలని కోరారు అన్ని గ్రామాల్లో గ్రామ సభలకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.

# తరుగు పేరుతో మాయాజాలం

**ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అధికారులు, మిల్లర్లు కుమ్మక్కు!**

**బాధిత రైతుల ఆవేదన**

**తుకాల్లో దోపిడీపై కలెక్టర్ కు రైతుల ఫిర్యాదు**



పెన్‌పహాడ్ జూన్ 03 (మనం న్యూస్):మండల పరిధి అనంతారం గ్రామంలోని పిఏసిఎస్ రైతు కొనుగోలు కేంద్రంలో అధికారులు, రైస్ మిల్లర్లు కుమ్మక్కై రైతులను దోపిడీ చేస్తున్నారని బాధిత రైతులు జిల్లా కలెక్టర్‌కు బుధవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ రైతుల సంతకాలను వారి అనుమతి లేకుండా సిబ్బందే ఫోర్జరీ చేసి కొనుగోలు పత్రాలను చాలా రోజుల తర్వాత అందజేస్తున్నారని ఆరోపించారు యాసంగి-2026 సీజన్‌లో కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిబంధనలకు విరుద్ధంగా ఒక్కో బస్తాకు అదనంగా 2 కిలోల వరకు తరుగు తీస్తున్నారని, కొనుగోలు పత్రాలు, రవాణా బిల్లులు, మిల్లుల రశీదుల మధ్య భారీ తేడాలు ఉన్నాయని, తూకాల్లో కూడా వ్యత్యాసాలు కనిపిస్తున్నాయని తెలిపారు. అదేవిధంగా హమాలీ, రవాణా చార్జీల పేరుతో ప్రతి క్వింటాపై రూ.57.50 వరకు అదనంగా వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ విధంగా రైతులకు తీవ్ర ఆర్థిక నష్టం కలుగుతోందని, ఇలాంటి ఘటనలు ఒక్క రైతుకే కాకుండా పలువురు బాధిత రైతులకు జరిగాయని తెలిపారు పిఏసిఎస్ అధికారులు, సంబంధిత రైస్ మిల్లర్లపై సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకుని రైతులకు న్యాయం చేయాలని అనంతారం పిఏసిఎస్ బాధిత రైతులు జినకల నాగార్జున, డి. చెన్న కృష్ణయ్య,వి. కిషోర్ రెడ్డి, ఓర్సు ముత్తయ్యలు కలెక్టర్‌ను కోరారు.

# ఘనంగా హరీష్ రావు జన్మదిన వేడుకలు

**కేక్ కట్ చేసి, ఆహార పొట్లాల పంపిణీ**

**ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్సీ కార్పోరేషన్ మాజీ ఛైర్మన్ వై. నరోత్తం**



జహీరాబాద్ జూన్ 3 మనం న్యూస్: బిఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు 54వ జన్మదినం సందర్భాన్ని పురస్కరించుకొని బుధవారం నాడు మండలం కేంద్రమైన మొగుడంపల్లి గ్రామంలో అతని జన్మదినోత్సవ వేడుకలను బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఘనంగా జరుపు కోవడం జరిగింది.ఈ కార్యక్ర మానికి రాష్ట్ర ఎస్సీ కార్పోరేషన్ మాజీ ఛైర్మన్ వై నరోత్తం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వై నరోత్తం కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి, హరీష్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పేదలు, నిరుపేదలతో పాటు ప్రధాన రహదారి కూడలి వద్ద ప్రయాణికులకు ఆహార పొట్లాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వై నరోత్తం మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధిలో తన్నీరు హరీష్ రావు పాత్ర ఎంతో కీలకమైందని అన్నారు. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉందని ఆయన చెప్పారు. హరీష్ రావు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవ చేయాల ని కూడా ఆయన ఆకాంక్షించారు. మండల బిఆర్ఎస్ నాయకులు యస్.గోపాల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బోయిని రాములు, శివకుమార్,యం. మల్లేశం, ప్రభు, జేట్టప్ప, అనంత్ రామ్, అంజన్న, బాల్ రాజ్,శంకర్, కిషన్,కీరు,పవన్ రాథోడ్, మేఘనాథ్,మితున్ రాథోడ్, కృష్ణ,మహేష్, ఠాకూర్,స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, అభిమానులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విధుల్లో ఉన్న పోలీసులపై దాడి చేసిన వ్యక్తి అరెస్టు

జహీరాబాద్ జూన్ 3 మనం న్యూస్: జహీరాబాద్ మండలం చిరాగ్‌పల్లి పోలీసు స్టేషను పరిధిలోని మొగుడం పల్లి మండలం ధనాసిరి గ్రామ బస వేశ్వర చౌక్ వద్ద వాహనాలను తనిఖీ చేయడానికి వెళ్ళినా పోలీసులపై అదే గ్రామానికి చెందిన ఆర్య రమేష్ అనే వ్యక్తి వారి విధులకు ఆటంకం కల్పించడమే కాకుండా అసభ్య పదజాలంతో దూషించినందున ఆ వ్యక్తిపై కేసు నమోదు చేసి, అరెస్టు చేసినట్లు ఆ స్టేషను ఎస్ఐ కే రాజేందర్ రెడ్డితెలిపారు. గత నెల 31వ తేదిన విధుల్లో ఉన్న పోలిసులపై దాడి చేసిన ఆ వ్యక్తిని బుధవారంనాడు అరెస్టు చేసి, రిమాండుకు పంపినట్లు ఆయన చెప్పారు. చిరాగ్‌పల్లి పోలీసు స్టేషనుకు చెందిన పోలీసు జవాన్లు (కానిస్టేబుళ్లు) చాకలి తుకారం, మన్నె గణేష్ ప్రభుత్వ మోటారు సైకిలుపై అధికారిక విధుల్లో భాగంగా వాహనాల తనిఖీకి వెళ్తుండగా, ధనసిరి గ్రామంలోని బసవేశ్వర చౌక్ వద్ద ధనాసిరి గ్రామానికి చెందిన ఆర్య రమేష్ అనే వ్యక్తి వారిని అడ్డగించి, అసభ్య పదజాలంతో దూషించి, విధుల నిర్వహణకు ఆటంకం కలిగించాడంతో ఈ సంఘటన జరిగిందని, అంతేకాక ప్రభుత్వ మోటారు సైకిలు తాళం చెవిని లాక్కొని, పోలీసు కానిస్టేబుళ్లు గణేష్‌ను తోసివేయడంతో ఆయన కిందపడి పోయి ఎడమ చేతికి గాయమైందని, కానిస్టేబుల్ తుకారం ఫిర్యాదు మేరకు చిరాగ్‌పల్లి పోలీసు స్టేషనులో కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టి నట్లు, దర్యాప్తులో భాగంగా నిందితుడిని అరెస్టు చేసి, గౌరవ న్యాయస్థానం ఎదుట హాజరుపరచగా, కోర్టు రిమాండు విధించిందని ఎస్ఐ రాజేందర్ రెడ్డి వివరించారు. ప్రభుత్వ ఉద్యోగులు తమ విధులను నిర్వర్తించే సమయంలో వారికి అడ్డంకులు కల్పించడం, దుర్భాషలాడడం, బెదిరించడం లేదా దాడి చేయడం చట్టరీత్యా శిక్షార్హమైన నేరమని ఆయన గుర్తు చేశారు. విధి నిర్వహణలో ఉన్న ప్రభుత్వ అధికారులను లేదా సిబ్బందిని అడ్డుకునే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోబడ తాయని ఆయన స్పష్టం చేశారు. ప్రజలు చట్టాన్ని గౌరవించి, ప్రభుత్వ సిబ్బందితో సహకరించాలని పోలీసు శాఖ విజ్ఞప్తి చేస్తోందని ఆయన పేర్కొన్నారు.




# ఈతకు వెళ్లి బాలుడు మృతి



పెన్ పహాడ్ జూన్ 03 (మనం న్యూస్): సరదాగా ఈతకు వెళ్లిన బాలుడు ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందిన విషాదకర సంఘటన మండల పరిధిలోని ధర్మాపురం గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి... గ్రామానికి చెందిన బొల్లికొండ సోమయ్య కుమారుడు బొల్లికొండ విక్రమ్ (15) బుధవారం గ్రామ శివారులో ఉన్న బావి వద్దకు ఈత కొట్టేందుకు వెళ్లాడు. ఈత కొట్టే సమయంలో నడుముకు చున్నితో ప్లాస్టిక్ క్యాన్‌ను కట్టుకొని బావిలోకి దిగి ఈత కొడుతున్న క్రమశీలో క్యాన్ కు కట్టిన చున్ని ప్రమాదవశాత్తు ఊడిపోవడంతో విక్రమ్ నీటిలో మునిగిపోయాడనీ అతనితో పాటు ఉన్న ఇతర బాలురు భయాందోళనలకు గురై వెంటనే గ్రామానికి చేరుకుని విషయం గ్రామస్తులకు తెలియజేశారు. సమాచారం అందుకున్న గ్రామస్తులు సంఘటన స్థలానికి చేరుకుని బావిలో గాలింపు చేపట్టగా విక్రమ్ మృతదేహం లభ్యమైంది బాలుడి ఆకస్మిక మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా రోదించారు దింతో గ్రామంలో విషాదఛాయలు అలుముకొన్నాయి.



# సూరయ్య కుటుంబానికి అండగా ఉంటాం: దొంగరి సురేష్

పెన్‌పహాడ్ జూన్ 03 (మనం న్యూస్) : మండలంలోని పొట్లపహాడ్ గ్రామంలో మంగళవారం గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందిన గంగారపు సూరయ్య పార్థివ దేహానికి బుధవారం సామాజిక కార్యకర్త, స్థానిక నాయకుడు దొంగరి సురేష్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూరయ్య అందరితో కలిసిమెలిసి తిరుగుతూ ప్రేమగా, ఆప్యాయంగా పలకరించే మంచి వ్యక్తని అన్నారు అలాంటి వ్యక్తి భౌతికంగా మన మధ్య లేకపోవడం ఎంతో బాధాకరమని తెలిపారు సూరయ్య కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటూ, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. పరామర్శించిన వారిలో ఆయన వెంట నాయకులు మేకపోతుల సైదులు, శ్రీకాంత్, నరేష్, తరుణ్, నాగయ్య, సోమేశ్వర్, అంజయ్య, రమేష్, నవీన్ తదితరులు ఉన్నారు..

# తెలంగాణ ఉద్యమ నాయకురాలు అనారోగ్యంతో మృతి

నంగునూరు జూన్ 03 మనం న్యూస్ : సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర కోసం ఉద్యమం నడుస్తున్న సమయంలో తన ఆట, పాటల, నృత్యం చేస్తూ ప్రజలను ఉద్యమం వైపు ప్రజలను ఆకర్షితులను చేయడంలో ఎంతో కృషి చేసిన నంగునూరు గ్రామానికి చెందిన సుద్దాల అండాలమ్మ అనారోగ్యం తో బుధవారం వేకువజామున మృతి చెందడం జరిగింది, ఇట్టి విషయాన్ని మాజీ మంత్రి హరీష్ రావు గ్రామ బిఆర్ఎస్ నాయకులు తెలుపగా ఆయన విచారం వ్యక్తం చేస్తూ ఆమె కుటుంబానికి అర్థం సహాయం చేయమని సూచన చేయడంతో మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు చౌడుచర్ల జయపాల్ రెడ్డి □5,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సానాదుల బాలపోచయ్య, నల్ల పోచమ్మ దేవాలయ కమిటీ చైర్మన్ కోల మహేందర్ గౌడ్,ఉప సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు కోల శ్రీధర్ గౌడ్,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు దేవులపల్లి కనకయ్య బడే రాజయ్య, దేవులపల్లి రాజేందర్, దేవులపల్లి ఐలయ్య, జెల్ల మహేందర్, రాగుల మల్లేశం, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు